శంకరమంచి సత్యం స్మారక '89 ఉగాది కథల పోటీలో రూ. 1,116 ప్రథమ బహుమతి గెలుచుకున్న రచన

# మహోద్యమ సంగీతం



రోజులాగే తెల్లవారుఝామున నాలింటికి లేచి స్నానాది కాలు ముగించుకుని అయిదున్నరకల్లా రైల్వే స్టేషను చేరు కున్నాను.

ఎప్పటిలాగే ప్రయాణీకులతో నిండివుంది ప్లాట్‌ఫామ్.

**పది నిమిషాలు- పదినిమిషాలంటూనే గంట లేటైంది. వెళ్ళి పేపరూ, ఇలస్ట్రేటెడ్ వీక్లీ తీసుకున్నాను.**

ప్రతి రోజూ తాండూరు నుంచి ఉదయం రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌లో హైదరాబాదు వెళ్ళి సాయంత్రం ఎక్స్‌ప్రెస్‌కి తిరిగొచ్చేవాళ్ళని స్వచ్ఛమైన ప్రయాణీకులుగా గుర్తించరు, మా దాదులకి గుర్రై తాము డబ్బు చెల్లించి రిజర్వు చేయించుకున్న సీట్లని మాతో పంచుకోవలసొచ్చే 'నిజమైన' ప్రయాణీకులు. ఏదో ఒక మార్గాన సకలగడ్డీ కరచి సంపాదించిన సొమ్ములో కొంత భాగాన్ని జేబుకొట్టో, కన్నంవేసో, మరో నిమాత్న పంథాలోనో ఎత్తుకుపోయిన చోర కళాకారుల పట్ల- పోగొట్టుకొన్న కళాకారులకెంత తిరస్కార భావముంటుందో- ఇంచుమించు మా సీజన్ టికెట్‌దారులపట్లా 'నిజమైన' ప్రయాణీకులకు అలాంటి భావమే వుంటుందనుకుంటా.

సీజన్ టికెట్‌పై టూటయిర్- త్రీటయిర్ కోచ్‌లలో ప్రయాణించడం చట్టరీత్యా నేరం. నాకు తెలుసు. నాకే కాదు. నాలాగే తాండూరు-హైదరాబాదుల మధ్య దినకాలంలో ఉత్తమ భాగాన్ని గత్యంతరం లేక గడుపుతూన్న దాదాపు రెండు వందల మందికీ తెలుసు. ఆ మాట సీజన్ టికెట్‌మీద రాసుంటుంది గూడా. కాని, అవసరం చట్టాన్నెరుగదని పెద్దలనలేదూ. ఆ సూక్తిని మనమంతా ఎవరికవసరమైనప్పుడు వారం అన్వయించుకోవడం లేదూ-?

ఒకసారి ఖాళీగా కన్పించిన కోచ్‌లోకి బొరియలోకి ఉడుతల్లా జొరబడ్డ మమ్మల్ని చూసి కొరకొరలాడి- పట్టనివాడిలా, మెడకాస్త సాగదీసి, బుంగమూతి పెట్టి, కండ్లార్పుతూ, అమాయకుడిలా కూర్చున్నాడు వాళ్ళ బెర్తుమీద.



అడుక్కుతినేవాళ్ళు రాగానే వాళ్ళపైబెట్టి మాకు తెలీకుండా వుండాలనేమో ఆంగ్లంలో వ్యాఖ్యానించాడు స్వచ్ఛమైన ప్రయాణీకుడొకడు. "వీళ్ళకంటె ఆ బిచ్చగాళ్ళే నయం. వాళ్ళ దారిన వాళ్ళడుక్కుని ఓ మూలన ముడుచుకుంటారు తమ తప్పిదాన్ని గురించిన స్పృహ వున్నవాళ్ళలా- వీళ్ళని చూడండి" అని మావైపొక కొరడా ఝుళిపింపులాంటి చూపు విసిరి అన్నాడు. "చట్టరీత్యా నేరస్థులై వుండిగూడా పెద్ద దాంబికమూ, దౌర్జన్య మూనూ"

మా మిత్రుడా మాటలు అర్థంకాని వాడిలా, తనకు నా వెత్తురు ఓపికజేసుకుని చెప్పబడసాగింది కానీ, మిత్రుడవలంబించిన మార్గమే మేలన్పించి మెడ సాగదీయడానికి విఫలయత్నం చేశాను. చాలా యేండ్ల క్రితం సంగతిది- ఇప్పుడు ఎక్కువ ప్రయత్నించాల్సిన అవసరం లేకుండానే మెడ సాగదీయగలను. బుంగమూతి పెట్టి రెప్పలార్పగల్గుదును కూడా. కృషితో సాధ్యంకానిదేముందిగానీ- మరీ ఇటీవల ఈ ఆంగికమూ, అభినయాలతో వాలకమూ- రూపురేఖలూ మారిపోతున్నాయని శ్రేయోభిలాషులు వ్యాఖ్యానించిన మీదట వేరిలో ఓ ఇంగ్లీషు దినపత్రికా, వీలైతే ఓ వీక్లీ పుంచుకోడం మొదలుపెట్టాను. అప్పుడప్పుడు మనం కూడా చదూకోవచ్చుగూడా కదా అని.

తాండూరు నుంచి హైదరాబాదుకు మూడు గంటల ప్రయాణం. ఒక్కోసారి ఎక్కువ సమయం పట్టొచ్చుగూడా. ఇట్లా రోజూ ఉదయం మూడు గంటలూ, సాయంత్రం మూడు గంటలూ ప్రయాణం చెయ్యడం ఎంత విసుగ్గా, చికాగ్గా వుంటుందో మీరు ఆలోచించండి. ఈ కొద్ది దూరం తమ బెర్తుల్ని మాతో పంచుకుంటే దీర్ఘ దూరయాత్రికులకు పోయేదేముంది చెప్పండి!

రైలు తాండూరు ప్లాట్‌ఫామ్‌పై ఆగిందో లేదో- అప్పటిదాకా పడుకున్న తమ పరివారాన్ని 'లేచికూర్చో రాదూ', 'తెల్లగా తెల్లవారుతూంది- లేచి కూర్చో వచ్చుగా' అంటూ మేలుకొలుపు గీతాలు పాడ్తుండిన మగరాయుళ్ళు- 'పడుకో', 'పడుకోచన్నన', 'ఏం కొంప మునిగిందని అట్లా మేకుల కూర్చుంటావూ?'

మాటరాని
అనుభూతిని
మౌనంగా
ధరించండి!



రాజ్‌కమల్
పోలియెస్టర్ మరియు
కాటన్ ప్రింటెడ్ చీరలు

అంటూ పవ్వళింపు పదాలు మొదలెడతారు- ఎందు కంటారూ? తాము పడుకుంటే పెద్దగా ప్రయోజన ముండదని తెలుసుగనక.

ఇల్లాంటి సందర్భాల్లో మనుషుల్లో కొందరికైతే మరీ నాపు తెలివి వచ్చిపడుతుంది. నిక్షేపంలా రాయిలా వున్న వాడు కాస్త శపీమని పడుకుని రోగిష్టివాడిలా ముఖం పెట్టి మూలుగ్గూడా పెడ్తాడు ఒక్కోసారి. ఇంక అతన్ని లెమ్మని ఎట్లా అంటాం చెప్పండి! ఎంత సీజన్ టికెట్ దారులమైతే మాత్రం మేం మాత్రం మనుషులం గామా- మాలో మానవత్వం లేదూ?!

ఇవ్వాళ గూడా మిత్రులం ఒకళ్ళనొకళ్ళం వెదుక్కుని కలుసుకున్నాం. అయితే రైలు రాగానే వర్ణించుకోవాల్సిన అవసరం లేకుండానే తెలిసిపోయింది ఇక ఎవరి తోవ వారిదే అని. ఆవిరిస్తే పేగుల్లెక్కబెట్టడం మాకు రాదేమోగాని రైలు కూత వేస్తే చాలు ఇవ్వాళెంత రష్ వుందో ఇట్టే కనిపెట్టేస్తాం మేము. అసలు రైలు ఇంజన్ చూడగానే మాకు తెలిసిపోతుంది. బోలెడు బరువు లాగుతూ చెమటలు గక్కుతున్న ముఖంలా కన్పిస్తుంది. ఇక ఆ కూతంటారా- 'ఊ.. ఎంతమంది తగలడతారో త్వరగా తగలడండి' అన్న మాటలైతే మాకు ఆ కూతలో స్పష్టంగా వినబడతాయి.

ఇవ్వాళ- 'అబ్బా ఈ జనంతో చస్తున్నాన్రా దేవుడా!' అని కూసింది రైలు. పాపం- ఎంత రైలేతే మాత్రం అది గూడా ఓ 'యిదే'గా! దానికి మాత్రం 'అది' వుండొద్దూ అన్పించింది నాకు.

కోచ్‌లు ఎక్కడికక్కడ చిమ్ముకుపోతాయేమో నన్నంత రద్దీ! తలుపుల దగ్గర కడ్డీలు పట్టుకుని విల విల్లాడుతున్నారు. అసలు జీవితం గూడా సాహసమయమైపోతోందన్న మాట!

అసలే బంగారం- ఆపై తావిగూడా అబ్బిందన్నట్లు- మానసికమైన పిరికితనంతోబాటూ శారీరక దౌర్బల్యం గూడాగలవాణ్ణి కావడంతో ఏ కోచ్‌లోనూ ఎక్కలేక పోయాను.

ఏం చెయ్యాలో తెలీక బహుశా బిత్తరచూపులు చూస్తూండి వుంటాను. లేకపోతే మొదటిసారిగా రైలు ప్రయాణానికి వచ్చినవాడిలా కన్పించుంటాను నన్ను గమనిస్తూండిన ఆ పెద్దమనిషికి- "ట్రెయిన్ కదుల్తోంది- ఎక్కడో ఒకచోట ఎక్కేయండి" అని ఆయాచితంగా సలహా ఇచ్చాడు.

ఇంతలో రైలు కూత వేసింది- 'కదుల్తున్నాన్రా' అంటూ.

ముందుకో వెనక్కో గుర్తుతెలియని గుబగబా పది అడుగులు వేశాను. వచ్చిపడిన తలుపులోంచి ఎక్కేశాను కదిలే లోపున. ఇప్పటికీ ఆశ్చర్యపోతుంటాను 'నాలో అంత చురుకుదనం వుందా!' అని.

నన్ను ప్రోత్సహించిన పెద్దమనిషే సీటు చూపించాడు- చూపిస్తూనే నా చేతుల్లోంచి పేపరు తీసుకుని తిరగేయసాగేడు.

ఎదురుగా వున్న బెర్తుపైన జులపాల జుత్తూ, పర్మాస్ వాక్కా, అవిస్ జీన్సూ వేసుకున్న అమ్మాయి నావంక చూసి మృదువుగా నవ్వి చొరవగా నా చేతుల్లోంచి ఇలస్ట్రేటెడ్ వీక్లీ తీసేసుకుంది.

కోచ్‌లో చాలా ఖాళీ వుంది. తాండూరు దాటుతూండగా కిటికీలోంచి చూస్తేగాని తెలీలేదు. ఇవ్వాళ భవిగి భద్రేశ్వరస్వామి జాతర. నేను చూసిన రద్దీ అంతా తాండూరు జాతరదే.

దిక్కులు చూస్తూ- మధ్య మధ్య ఆ జీన్స్ అమ్మాయివంకా, ఆ పెద్దమనిషి వంకా చూస్తూ కాలక్షేపం చేయసాగేను.

అటు- అడ్డ బెర్తు పై అంతస్తులో ఒక పెద్దమనిషి శాలువా కప్పుకొని పడుకున్నాడు. నారింజపండు రంగులో కన్ను తిప్పుకోనీయనంత చక్కగా వుందా శాలువా! నాజూకైన పాదాలు ధోవతి కుచ్చెళ్ళతోబాటు ఆ శాలువా ఆచ్ఛాదనంలోంచి కొంచెం బైటికి వచ్చి ఆకర్షణీయంగా కన్పించాయి. అందమంటే ముఖంలోనే వుండనక్కరలేదు. కొన్ని వస్తువుల కలయికలో, కొన్ని భంగిమల మెరపులోనూ అందం వచ్చి చేర్చుంటుంది



కాబోలు అనుకున్నాను.

"ఇక్కడ చూశారా అంకుల్- జాకిర్ హుస్సేన్‌ఖాన్ యేమంటున్నాడో- ఇవ్వాళ ప్రపంచంలో భారతదేశానికున్న ఖ్యాతి అంతా భారతీయ సంస్కృతి పుణ్యమే అంటున్నాడు-"

జులపాల జుత్తూ- జీన్స్‌తో వున్న ఆ అమ్మాయి చక్కటి తెలుగులో మాట్లాడగానే ఎందుకో తెలీదుగాని నాకు చాలా సంతోషమూ, పిసరంత గర్వమూ కలిగాయి.

కాసేపట్లో ఆ పెద్దమనిషే- ఆ అమ్మాయీనన్నుర్ని మరచేపోయారు. మదరాసు సంగీత కచేరీల గురించీ, స్పిక్‌మాకే గురించీ కాసేపు మాట్లాడారు. హిందీ మెహదీహసన్- రవిశంకర్, అమ్జద్ అలీఖాన్ లాల్‌గుడి, బాల మురళి- భీంసేన్ జోషీల జుగల్ బందీలను గురించి చెప్పుకొని పరవశించారు. తరువాత 'ఘరానా'లను గురించీ, జనకరాగాలు- థాట్‌లను గురించీ చెప్పు కుంటూ బాలమురళి- బాలచందర్‌ల పోలెమిక్స్‌పై చర్చ మొదలేశారు.

నాకూ సంగీతమంటే కాస్త ఆసక్తేగానీ వాళ్ళ మాటలు నాకేమీ అర్థం కాలేదు. వాళ్ళ ప్రపంచమే వేరన్పించింది. అర్థంకాకపోయినా వాళ్ళ మాటలు

కొంచెం వింతగా అనిపించి వింటూ కూర్చున్నాను.

నాలాగే అటు కూర్చున్న సేఠ్‌జీ కూడా కొంచెం ఆసక్తి కనబరచేడు.

ఆ జీన్స్ అమ్మాయి మాటలు వినముచ్చటగా వున్నాయి- 'నెరితి', 'మనోధర్మం', 'హృదయస్పందన' అంటూ వింతైన పదాల్ని వాడుతోంది.

గాత్రం ఎంత బాగున్నా, విద్వత్తు ఎంత వున్నా గానంలో మనోధర్మం లేకపోతే 'నెరితి'గా వుంటుందిట.

సంగీతంలో గాయకుడి మనస్సు ప్రతిఫలించాలిట. సంగీతాన్ని గురించి అతని అవగాహన- అనుభూతి గానంలో విన్పించాలిట. అదిట 'మనోధర్మ సంగీతం' అంటే.

అటువంటి మనోధర్మ సంగీతం వింటే శ్రోతకు 'హృదయస్పందన' కలుగుతుందిట. మదరాసులో బడే గులామలీఖాన్ కచేరి విన్నాక జీయస్పీ ఆయనకు పాదాభివందనం చేశాట్ట. అదిట 'హృదయస్పందన'- అంటే.

ఈ విశ్వవనాలన్నీ ఆ అమ్మాయి ఎక్కడేనా చదివిందో- విన్నదో- తనకు తానుగా గ్రహించిందో! ముక్కు మీద వేలేసుకోవాలన్పించింది నాకు- తమాయించుకున్నాను.

అటు కూర్చున్న సేఠ్‌జీకి ఆసక్తిపోయినట్లుంది- కాసేపుపోయాక పేపర్లో పడ్డాడు. మరి కాసేపుపోయాక వాళ్ళిద్దరివైపు జాలితో చూసి పేపర్లో షేర్ మార్కెట్‌పై దృష్టి సారించాడు.

నారింజపండు రంగు శాలువా కప్పుకున్న వ్యక్తి కాస్త మెరిసి గొంతుకష్టం తొలగించుకోవాలనుకున్నట్టు కొంచెం దగ్గేడు. ఆ దగ్గు వినగానే పెద్ద మనిషి మేలుకునే వున్నాడన్పించింది.

అంతలో సంగీతజ్ఞుడైన ఈ పెద్ద మనిషి జీన్స్ అమ్మాయితో "పాండురంగ జోషీగారని - మంచి సంగీత విద్వాంసులు" అంటూ నేలు శాలువా దిశగా చూపించేడు. "ఇవ్వాళ సాయంత్రం చిక్కడ్‌పల్లి త్యాగరాయ గానసభలో వీరి హిందూస్తానీ కచేరీ వుంది. వీరి తనయులు సహగానం - అంబా ప్రసాద్, షేక్ దావూద్ గార్ల వాద్య సహకారం నీకు వీలైతే ఊహు - అలాకాదు. వీలు చేసుకుని రామ్మా" అంటూ తన బాగ్‌లోంచి తీసి ఒక పాస్ ఇచ్చేడు.

జీన్స్ అమ్మాయి కొంచెం తటపటాయిస్తూనే కృతజ్ఞతలు చెబుతూ 'పాస్' తీసుకుంది.

నాకూ ఒక పాస్ ఇస్తే బాగుణ్ను అన్పించింది. సాయంత్రం ఆ త్యాగరాయ గానసభకు వెళ్ళి వీళ్ళిద్దరూ చెబుతూన్న 'సొది'లో ఎంత నిజమో, ఎంత కాల్పనికతో తెలుసుకోవాలని అన్పించసాగింది. ఆ పెద్ద మనిషి ముఖం వంకా, బాగ్ వంకా చూశానుగానీ ఆ పెద్ద మనిషి నన్నుపేక్షించడానికే నిర్ణయించుకున్నట్టు కన్పించేడు.

మనసు చివుక్కుమన్నట్టు జ్ఞాపకం - చదివి వాళ్ళు నిర్లక్ష్యంగా పక్కన పడేసిన పేపరూ, పిక్లీ తీసుకుని క్రమంలో పెట్టి బాగ్‌లో పెట్టుకోసాగేను.

తన తప్పు గ్రహించిన దానిలా "సారీ - సారీ" అన్నది జీన్స్ అమ్మాయి మృదువుగా.

"భీమ్‌సేన్ జోషీ పది పన్నెండేళ్ళ వయస్సులో ఇల్లొదిలి, తల్లిదండ్రులొదిలి వెళ్ళిపోయాడు సంగీతం నేర్చుకోడానికి. ఆయన కచేరీలో ఇప్పటికీ ఆ సాహసికత, దుడుకు ధ్వనిస్తూనే వుంటుంది" మళ్ళీ మొదలెశాడు సంగీతజ్ఞుడు.

చూశాడు. ఇహ లాభం లేదు. వీళ్ళ కర్మ ఇంతే అనుకున్నట్టున్నాడు తిరిగి షేర్ మార్కెట్‌లో మునిగిపోయినాడు.

నాకు కూడా తలనొప్పిగా వుంది. కాఫీగానీ టీ గానీ కాఫీయండి. లేచి అవతలికి వెళ్ళి కావలిస్తే ఎక్కడైనా

---

# శంకరమంచి సత్యం స్మారక

# '89 ఉగాది కథల పోటీ ఫలితాలు

## * ప్రతిష్ఠాత్మక బహుమతి రు. 1,116

## <u>మనోధర్మ సంగీతం</u>

## —'కృష్ణ' ఎమ్.ఎస్.రావ్, వికారాబాద్

### * ప్రత్యేక బహుమతి రు. 500

### <u>పిల్లకాలువలు</u>

### — కాయితి అప్పారావు, విశాఖ

### * మూడు రు. 200 కన్సొలేషన్ బహుమతులు

<u>జీవితమంతా ఆషాఢమైతే</u>

— మద్దాళి నిర్మల, నెల్లూరు

<u>సుబ్బారావు సినిమాకెందుకు వెళ్ళాడు?</u>

- పరేష్ ఎన్.దోషి, కల్మల్ చెరువు

<u>జారిపోయిన జీవితం</u>

- ఇంగువ అన్నపూర్ణ, హైదరాబాద్

*సాధారణ ప్రచురణకు స్వీకరించిన కథల జాబితా అతి త్వరలో ప్రచురిస్తాము. సాహితీ రంగంలో పేరెన్నికగన్న ప్రముఖులు, ఔత్సాహికులు పోటా పోటీగా రచనలు పంపి యీ పోటీని దిగ్విజయం చేసినందుకు పాల్గొన్న అందరు రచయితలకు మా అభినందనలు. ఉత్తమ కథల ఎంపికలో మాకు సహకరించిన శ్రీ సైమల్‌కు ధన్యవాదాలు.*

*ముందు ప్రకటించిన బహుమతులతో పాటు న్యాయ నిర్ణేతల ఏకగ్రీవ నిర్ణయం ప్రకారం రు. 500 ప్రత్యేక బహుమతి కూడా నెలకొల్పి ప్రకటిస్తున్నాము. అత్యుత్తమ రచనగా 'మనోధర్మ సంగీతం' ఎన్నిక కాగా, రు. 500 ప్రత్యేకంగా గెలుచుకున్న రచన విశిష్టతను రసజ్ఞ పాఠకులు గ్రహించగలరని మా నమ్మిక.*

*విజేతలందరికీ మా శుభాకాంక్షలు*

*ఈ కథలపై పాఠకుల అభిప్రాయాలు ఆహ్వానిస్తున్నాం.*

—ఎడిటర్

---

సేఠ్‌గారికి తలనొప్పి ఎక్కువ కాసాగినట్టుంది. ఒకటి, రెండుసార్లు ఓరగా నిరసనగా ఆ పెద్ద మనిషి కేసి చూశాడు. తరువాత ఆ అమ్మాయి వంక

వెళ్ళిందామనుకున్నాను. అయితే ఈ జీన్స్ అమ్మాయి మాటలూ, సంస్కారం నిండిన ఆ చూపులూ, ముఖంలో తొణికిసలాడే మార్దవం నన్ను కట్టిపడేశాయి.




నిజం చెప్పాలంటే ఈ కోచ్‌లో కూర్చుని పక్క వాయిద్యాలేమీ లేకుండానే, తన మాటలతోనే అద్భుతమైన మనోధర్మ సంగీత కచేరీ చేస్తున్న యువవిద్వాంసురాలిలా స్ఫురించిందా అమ్మాయి.

ఇంతలో పాటలు పాడుతూ అడుక్కునే పిల్లవాడొకడు వచ్చేడు. పది పన్నెండేళ్ళ వయస్సుంటుంది. చేతుల్లో తాళం వేసే 'అశాస్త్రీయ' వాయిద్యం ఒకటు న్నాకూటుంది.

చూడగానే సంగీతజ్ఞుడు అమ్మాయి వంక చూసి నవ్వేడు "ఇది మన సమాజంలో సంగీతానికి గల స్థానానికీ, మనవాళ్ళ అభిరుచికీ ఇదో నిదర్శనం - నీడొక నీడిల్ ఆఫ్ ది బాలన్స్ - హహ్హ"

"ఏంటి అంటున్నార్ అంకుల్ - నీడిల్ ఆఫ్ ది బాలన్సా? తరాజులో ముల్లా? బాగుంది అంకుల్" అంటూ నవ్వింది జీన్స్ అమ్మాయి.

సేఠ్‌జీ ఆ పిల్లవాణ్ణి, ఆ వాయిద్యాన్ని ఎగాదిగా చూసి నుదురు కొట్టుకున్నాడు - 'కర్మ' అన్నట్టు.

ఆ పిల్లవాడు బెదురు బెదురుగా అందరి వంకా చూశాడు. ఇటువంటి తిరస్కారాలు కొత్తేమీ కాదన్నట్టు చూపులు వాల్చి ఓసారి అందరికీ వినమ్రంగా నమస్కరించాడు. తాళం వేసే పరికరాన్ని ఒకసారి పరీక్షించి బుజ్జి ఆవు దూడలా మోర పైకెత్తి కన్నులరమోడ్చేడు.

సంగీతజ్ఞుడు చిరునవ్వుతో తల పంకిస్తూ చూస్తున్నాడు.

సేఠ్‌జీ వాళ్ళిద్దరి వంకా చూసి ఏమనుకున్నాడో ఏమో పకపకా నవ్వేడు 'మీ రోగం బాగా కుదిరిందన్నట్టు' - కుడి చేతి చూపుడు వేలు ఆడించాడు. ఆ వెంటనే పేపర్లో మునిగిపోయాడు.

పిల్లవాడు మళ్ళీ కాస్త బెదురు చూపేడు.

జీన్స్ అమ్మాయి మాత్రం చిరునవ్వుతో, సానుభూతితో చూసింది వాడివైపు.

"తూ వలా జాయేతో మై క్యాకరూంగా - తుమ్ లౌట్ కర్ నహీ ఆయేతో మై క్యాకరూంగా" అంటూ పాడసాగేడు.

వాడు కంఠం విప్పగానే సేఠ్‌జీ ముఖం పేపర్లోంచి ఇవతలకి వచ్చింది.

చక్కగా పాడుతు న్నట్టనిపించింది నాకు. రాగాలు, తాళాలు, శాస్త్రం వగైరాలు నాకేమీ తెలియవనుకోండి - జీన్స్ అమ్మాయి వేపు, సంగీతజ్ఞుడి వైపు చూశాను.

ఆ అమ్మాయి ముఖాన సహజ సానుభూతి కన్పిస్తోంది.

విన్నకొద్దీ ఇంకా బాగా అన్పించసాగింది ఆ పిల్లవాడి పాట. ఆ పాట వింటూన్నకొద్దీ నా మనసులోనో, హృదయంలోనో ఏదో కరుగుతు న్నట్లనిపించింది. నాకు కావ్య భాష రాదు - అయితే ఇంతకంటే మామూలుగా చెప్పలేననుకుంటా.

పాట అయిపోగానే మా అందరికీ నమస్కారం చేశాడు వాడు.

జీన్స్ అమ్మాయి నవ్వింది - ఆ నవ్వులో మెప్పూ వుంది. ఆశ్చర్యమూ వుంది . "ఇంకో పాట సునావ్ బాబూ" అంది హిందీలో.

వాడు ఇంకో పాట పాడసాగేడు. పాట సాహిత్యం నాకు సరిగా గుర్తులేదు గాని "మేరీ ... జవానీ... యాద్‌కరో - యాద్‌కరో ఓ... యాద్‌కరో" అన్న పదాలు గుర్తున్నాయి.

వాడి గొంతులో ఏం మహత్తుందో ఏమో అంతా చూస్తూ వింటూండిపోయారు.

మార్దవత - ఉహూ - కాదు - దీనత్వం - విషాదం కలసిన - ఉహు కాదు. నేను సరిగా చెప్పలేకపోతున్నాను.

"యాద్ కరో...ఓ-ఓ-యాద్‌కరో" అంటూ తీగలా సాగుతోంది ఆ కంఠస్వరం.

పాట సాగుతోంది. ఆ పెద్ద మనిషి వంకా, జీన్స్ అమ్మాయి వంకా చూడడం మరచిపోయాను ఆ పిల్లవాణ్ణే చూస్తూ. ఆ పాట - వాడి గొంతు నన్నేం చేస్తున్నాయో తెలుసుకోవాలని ప్రయత్నిస్తున్నాను.

నరాల్ని కొరికే ఓ శీతాకాలప్పొద్దున రవరవగా ఒంట్లో మధురమైన వేడిని నింపే సూర్యకాంతిలో



కూర్చున్నపుడు ఏ సుఖం మనిషిని వివశుణ్ణి చేస్తుందో అటువంటి సుఖమే అనుభూతిలోకి రాసాగింది నాకు.

నేను సంగీతమంటే చాలా ఇష్టపడతాను. కాకపోతే ఆ పెద్ద మనిషికీ, జీన్స్ అమ్మాయికీ వున్న సంగీత పరిజ్ఞానం నాకు లేదనుకోండి. నా మటుకు నాకు "యాద్‌కరో-ఓ-యాద్‌కరో" అంటూ ఆ పిల్లవాడు పాట ముగిస్తూంటే - ఇంకాసేపు అలా నా గుండెని తడిపితే బాగుండుననిపించసాగింది.

నేను రెండు క్షణాలు కళ్ళు మూసుకుని ఆ సుఖాన్ని సారభూతంగా అనుభూతిలోకి తెచ్చుకుని వాళ్ళిద్దరి వేపూ చూశాను.

పెద్ద మనిషి విస్మయచకితుడైనట్టు కన్పించాడు. జీన్స్ అమ్మాయి మాత్రం ప్రకృతిలోని ఒక అపూర్వమైన వింతని చూసినట్టు చూస్తోంది.

ఆ తరువాత ఆ అమ్మాయి పిల్లవాణ్ణి అడిగింది "ఇంకో పాట సునావ్ బాబూ" ఎలా అడిగిందంటారూ? ప్రేమగా - స్వంత అక్కలా అడిగింది.

చూస్తూ కూర్చుండిపోయాను.

ఆ లేత చేతుల్తో వాడు మళ్ళీ నమస్కారం పెట్టేడు. ఎంతో అనుభవజ్ఞుడూ - తాత్త్వికుడూ అయిన ఓ పెద్ద

మనిషి దీనవలా అన్పించిందండీ ఆ నమస్కారం! ఉన్నమాట నాకన్పించిన మాట చెబుతున్నాను. మీరు నన్ను పిచ్చివాడనుకోండి, వెర్రి వెంగళప్ప అనుకోండి.

వాడు మరో పాట పాడడం మొదలుపెట్టేడు - "కాంటోసే ఖీచ్‌కే యే దామన్..."

పాట చాలాసార్లు విన్నదే - కానీ ఏదో కొత్తదనం - కొత్త రుచీ విన్పిస్తోంది పాటలో. వాడు ఒక చరణాన్ని రెండో సారి అన్నప్పుడల్లా అరుగుతూన్న కొద్దీ సుగంధాన్ని ప్రసరించే గంధపు చెక్కలా మధురతరంగా విన్పిస్తోంది ఆ కంఠస్వరం.

సౌఖ్యం అనండీ, తియ్యదనం అనండీ, ఆర్ద్రత అనండీ - ఏమనాలో నాకైతే తెలీడం లేదు. నాకే కాదు, ఎంత పండితులైనా బహుశా మీకూ తెలిసేది కాదేమో!

నాకైతే అదొక లీలామానుషత్వం అన్పించింది. ఆ క్షణాన ఆ పిల్లవాడు వేణువును గొంతులో దాచుకుని పాటలా ఊదుతూన్న బాలకృష్ణునిలా స్ఫురించేడు. వాడు పాడుతూన్నంతసేపూ కిటికీలోంచి వస్తూన్న గాలులు వాయు రూపంలో వాణ్ణి లాలించుకుంటూన్న యమునా తరంగాల్లా అన్పించేయి.

పాట ఆపి మళ్ళీ 'సభికుల'కు నమస్కరించిన ఆ సహజ గాయకుడి కివ్వడానికని పది పైసలూ - పావలా కాకుండా - జేబు తడుముకుని చేతికి అర్థ రూపాయి బిళ్ళలా తగిలిన నాణేన్ని బైటికి తీయబోయాను. ఇంతలో—

జీన్స్ అమ్మాయి ఆనందంతో, చెమర్చిన కళ్ళ రెప్పలు కొడుతూ తన పర్సు తీసి పది రూపాయిలు తీసివ్వబోయింది.

అది చూసి సంగీతజ్ఞుడు తనూ ఓ అయిదు రూపాయిలు తీశాడు.

ఆ పిల్లవాడు విస్తుపోతూ సందేహంగా, జంకుగా చూసి తరువాత వాళ్ళ ముఖాల వంక చూసి మళ్ళీ నమస్కారం పెట్టి నోట్లు తీసుకున్నాడు.

అంతలో మూడో అంతస్తులో పడుకుని ఎవరూ గమనించకుండా వింటూండిన యువకుడు హడావిడి చెయ్యకుండా బద్ధకంగా పడుకునే "ఇధర్ దేఖ్" అని అయిదు రూపాయిల నోటు ఇచ్చేడు. అప్పుడు స్పష్టంగా చూశాను శాలువా కప్పుకున్న జోషీగారి అబ్బాయిని.

నా జేబులోనూ అయిదు రూపాయిల నోటు లేకపోలేదు. కానీ నెలాఖరు రోజులు. సాయంత్రం రైలెక్కేలోగా ఏ అవసరం పడ్తుందోనని తెంపుచేసి ఇవ్వలేకపోయాను. తల వంచుకుని అర్థరూపాయి బిళ్ళ పిల్లవాడి చేతిలో పెట్టాను.

తీసుకుని నాకూ నమస్కారం పెట్టేడు వాడు - పెట్టి వెళ్ళబోతూండగా

అప్పుడు చూశాను. పేపరు పక్కన పడేసి వెర్రి మావు మాస్తూ కూర్చున్న సేఠ్‌జీ అప్పుడు స్పృహలోకి వచ్చి "ఠైర్" అన్నాడు. వాడు వెనుదిరిగి రాగానే "ఏ ఊరేదిరా పిల్లాడా?" అనడిగేడు హిందీలో.

"నాసిక్ సాబ్" అన్నాడా పిల్లవాడు.

బాచిపట్లు పెట్టుకున్న వాడల్లా మోకాలు పైకెత్తి చేయి అన్చుకుని అన్నాడు సేఠ్‌జీ "ఏం పని చేస్తుంటావ్ రా నువ్వు?"

ఆ పిల్లవాడు కొంచెం సిగ్గుపడుతూ "ఇదేనండి" అన్నాడు.

"మాద్రా అబ్బీ - నా ఇంట్లో పనికి పెట్టు కుంటాను వస్తావా? తిండీ, బట్టా ఇస్తాను. ఏదైనా దంధా నేర్పిస్తాను. ఏం? వస్తావా?" అని కుతూహలంగా చూశాడు సేఠ్‌జీ.

ఆ పిల్లవాడి ముఖాన జంకూ, భయమూ, సందేహమూ నీడలుగా మసిలాయి.

అంతలో సేఠ్‌జీ అర్థం చేసుకున్నట్టు "అచ్ఛా - అచ్ఛా సోచ్" అని వాడు పోతూండగా మళ్ళీ "ఠైరో" అని పర్సులోంచి పది రూపాయిల నోటొకటి తీసి ఇచ్చి, ఎవరో పురికొల్పినట్టు మాలిమిగా వాడి వీపు తట్టి పొమ్మన్నట్టు చేయూపి - తరువాత తృప్తిగా తలూపు కొంటూ వుండిపోయాడు.

లాల్ ఘోష్ గురించి చెప్పేడు. కళ్యాణం రఘురామయ్యను గురించి చెప్పేడు— "పాండురంగ జోషిగారి జీవిత చరిత్ర గూడా ఇంచుమించు అలాంటిదే—" అంటూ జోషీగారిని గురించి చెప్పేడు — "తండ్రి చిన్నతనంలోనే పోయాడు. చిన్నపిల్లలతో ఇల్లు వెళ్ళదియ్యడానికి తల్లి వంట పనులు చేస్తుండేది. ఈయనకు చదువు సరిగా అబ్బలేదు. బడి ఎగ్గొట్టి వీథులు తిరుగుతూ సాయంత్రం గుళ్ళో భజనకు మాత్రం ఇచ్ఛితంగా చేరుకునే వాడు. ఒక మారనుకోకుండా సంగీత విద్వాంసులు దేశ్‌పాండేగారు యీ పిల్లవాడి కీర్తన వినడం జరిగింది. అంతే 'ఏరా అబ్బీ నాతో వచ్చేస్తావా సంగీతం నేర్పుతా' అన్నాడు. తలూపి ఇంట్లో చెప్పా పెట్టకుండా ఆయన్తో వెళ్లిపోయాడు జోషి. ఆరేడేంట్లు పోయాక మళ్లీ కన్నవూరు వెళ్లాడు.

## 'తిరుక్కురళ్' కామ విభాగానికి ఆరుద్ర అనువాదం

తమిళంలో తిరువళ్ళువార్ మహాకవి రచించిన 'తిరుక్కురళ్' తమిళ వేదంగా ప్రశస్తిగాంచింది. ఈ మహా కావ్యానికి దేశీయ భాషలలోనూ, విదేశీ భాషలలోనూ ఎన్నో అనువాదాలు వెలువడ్డాయి. తిరువళ్ళువార్ ఈ మహా గ్రంథంలో ధర్మార్థ కామాలను వివరిస్తూ, సార్వకాలికమైన సూక్తులను, సత్యాలను వెల్లడించడం వల్ల దీనికి ముప్పాల్ (త్రివర్గం) అనే పేరు కూడా వచ్చింది. 'తిరుక్కురళ్'లో మూడవదైన 'కామ విభాగం' మన ప్రబంధాలలాగా మోటు శృంగారాన్ని కాక, సున్నితమూ, సభ్యతాయుతమూ అయిన విప్రలంభ శృంగారాన్ని వివరిస్తున్నది.

ప్రముఖ కవి, పరిశోధకుడు అయిన ఆరుద్ర ఈ విభాగానికి 'దక్షిణ వేదం' పేరిట చేసిన అందమైన తెలుగు అనువాదాలను అతి త్వరలో 'ఆంధ్రజ్యోతి' వారపత్రిక ద్వారా అందజేయనున్నందుకు సంతోషిస్తున్నాం.

-ఎడిటర్

విస్తుపోయాను. ఆ సేఠ్‌జీకి పిల్లవాడి పాట దేన్ని గుర్తుకు తెచ్చి వుంది? ఎప్పుడో భగ్నమైపోయిన ప్రేమా? సంపాదనలో పడి పోగొట్టుకున్న అభిరుచా? మరేదైనా బలమైన మధురానుభూతా? హృదయంలో వుండీ తనకే దాని ఉనికి తెలీని కరుణా తంత్రిని వాడు మీటేడా?

ఆ పిల్లవాడు అవతలికి వెళ్లిపోయాడు. అక్కణ్ణుంచి నిశ్శబ్దంలోంచి వాడి గొంతు వినిపించ సాగింది. ఆ తరువాత మళ్లీ అవతలికి...

అట్లా లేత వయస్సులోని అర్భక శరీరంతో కాసేపొక కాలుమీదా, కాసేపు మరో కాలు మీదా నిల్చుని పాడుతూ కోచ్ ఒక చివర్నుంచి మరో చివరకు కదిలిపోతూ, క్రమంగా, క్రమంగా భిన్న ప్రవృత్తులుగల ప్రయాణికుల్లో నిద్రాణమైన- కొన్ని చోట్ల శుష్కమైపోయిన రస దృష్టిని మేల్కొల్పుతూ, చిగురింపజేస్తూ పోయాడు.

వాడు దూరంగా వెళ్లిపోయాక సంగీతజ్ఞుడు సన్నా

అప్పటికి తల్లి చనిపోయింది. చెల్లెళ్ని దూరపు బంధువు లెవరో వచ్చి తీసుకుపోయారు. 'ఈ సంసార జంఝాటం మంచి చిన్నతనంలో తెంచుకొని పోయుండక పోతే ఎక్కడో వంటలు చేసుకుంటూ బతికేవాడిని—' అంటారు పాండురంగ జోషీ గారిప్పటికీ నవ్వుతూ-"

విప్పారిన కన్నులతో ఆసక్తిగా వింటూ కూర్చుంది జీన్స్ అమ్మాయి.

నాంపల్లి స్టేషన్‌కు చేరిన తరువాత గానీ పాండు రంగ జోషీగారు శాలువా ముసుగు తీయలేదు.

కిందికి దిగగానే ఆయన ముఖాన్ని పరికించాను. నాకిదొక అలవాటైపోయింది. ముఖాన్ని చూసి స్వభావాన్ని అంచనా వేయడానికి ప్రయత్నిస్తుంటాను.

ఆ సంగీతజ్ఞుని ముఖాన కన్పించిన విజ్ఞత గానీ, జీన్స్ అమ్మాయి ముఖాన వెలుగులా కన్పిస్తూన్న సంస్కారం గానీ, ఆ కుమారుడి ముఖాన కన్పించిన నమ్రత గానీ లేశమైనా కన్పించలేదు జోషిగారి ముఖాన. దర్పం,




ప్రదర్శకత్వం మాత్రం కన్పించేయి. నా ఆలోచనా ధోరణి కారణంగా ఆయన నా కట్టా కన్పించుంటాడేమోనని మీరనవచ్చు. కావొచ్చునేమో గాని కాదనుకుంటా.

కానీ చూడండి ఆ విద్వాంసుడి స్థానంలో నేనే వుండి వుంటే ఆ పిల్లవాడిని భద్రంగా కనిపెట్టుకుని, స్టేషన్లో నాతో పాటు దింపుకునే వాడిని. వాడికి నచ్చజెప్పి అవసరమైతే నా నడ్గికి వెళ్లి వాడి తల్లిదండ్రులకు చెప్పనొప్పించి వాడిని నాతో తీసుకుపోయి సంగీతం నేర్పివుండే వాడిని. ఆ విధంగా సమాజం నాకు ఋణపడి వుండాల్సిన ఘనకార్యం ఒకటి నా మంచి జరిగివుండేది. అట్లాకాక ఆ సేఠ్‌జీలా నేనొక ధనవంతుడినైనా ఆ పిల్లవాడిని తీసుకుపోయి వాడి ఖర్చును భరించి వాడికి సంగీతం నేర్పే ఏర్పాటు చేసుండేవాడిని. నేనేగనక—

అంతలోనే జేబులో అయిదు రూపాయిల నోటుండీ గూడా ఆపిల్లవాడికి నేనివ్వ లేక పోయిన సంగతి గుర్తుకువచ్చింది. నాలిక కరుచుకోవలసిన అవసరం కల్పిస్తూ.

వాళ్ల నుంచి శలవు తీసుకుని అటూ ఇటూ పరికించ సాగేను తాండూరులో రద్దీ కారణంగా చెదిరిపోయిన మిత్రుల్ని తిరిగి కలుసుకోడం కోసం. అంతలో ఆ పిల్లవాడు కన్పించేడు.

తడుముకుంటూ నడుస్తున్న ఓ అంధురాల్ని చేయిబట్టి జాగ్రత్తగా నడిపించుకుంటూ, ఆరేడు సంవత్సరాల మరో పిల్లవాడిని ఎడమ చేత్తో సంబాళించుకుంటూ మనుషులూ, స్కూటర్లూ, ఆటోలూ, కార్లూ, రిక్షాల్లాంటి వాహనాల్నించి దారి వెదుక్కుంటున్నాడు.

ఆ స్త్రీ వాడి తల్లి కావొచ్చు. ఆ పసివాడు తమ్ముడై వుండొచ్చు. ఆ గుడ్డితల్లినీ తనే ఒక శిశువైతే మరో చిన్న శిశువున్నడిపిస్తూ ఎక్కడికి పోతున్నాడీ మహాపట్నంలో?! అనారోగ్యం పాలైన తల్లికి వైద్యం కొనుక్కోవడానికి వెళ్తున్నాడా? లేకపోతే జీవనోపాధి అన్వేషణలో నానగ్గి నుంచి సమూలంగా పెకలింపబడి వెదుతున్నారా? ఆ పిల్లవాడు పాటలు పాడి డబ్బు సంపాదించి కుటుంబాన్ని వెళ్లదీయాలా?

ఆ పిల్లవాణ్ని నేనెప్పటికీ మరచి పోలేదు. భగవంతుడు 'బతకరాకన్నా -యిట్లా' అని యిచ్చిన ఆ కంఠస్వరంలో ఆ కారుణ్యపు జీర ఎట్లావచ్చిందో! ఆ తల్లివల్ల వాడికున్న అమృత ప్రేమ నుంచి పొంగి వచ్చిందా? వ్యత్యాసాలూ, వైషమ్యాలూ, అమాయా, స్వార్థాలు మితిమీరిన యీ సంక్షేమ సమాజపు కారడవిలో ఒంటరియై పోయిన తన దౌర్భాగ్యం తలచుకుని కుమిలిపోవడం వల్ల వచ్చిందా? ఎట్లావచ్చిందోగాని ఆ మనోధర్మ సంగీతం గుర్తుకు వచ్చినప్పుడల్లా—

గారాలు, ముద్దులు పోవాల్సిన లేత వయస్సులోనే కుటుంబభారం మీదికి వేసుకుని తలిదండ్రుల ప్రేమలో తన్మయుడై పోవాల్సిన వయస్సులో తాత్వికుడైపోయిన ఆ పిల్లవాడు— అమానుష ధోరణిలో నడిపోతూన్న మన సమాజంలోని వైక్లబ్యాన్ని చూపే దిక్సూచిలా స్ఫురిస్తాడు జ్ఞాపకం వచ్చినప్పుడల్లా.



## కోకిలమ్మకో సలహా!

గున్నమామిడి గుబురులోనా దాగివున్నా కోకిలమ్మా
చివురుటాకులు బాగమేసి ఉలుకనేందుకు పలుకనేందుకు?
నీకొక్కదానికే చివురులన్నీ కడుపునిండా తింటె చాలా?
నీకై నువు పాడుకుంటూ బతుకుతూంటే అది మేలా?
కాకికైనా కోకిలకైనా కూడు గూడూ వున్నవాడే కదా తృప్తి!
నీది కాకిదీ రంగు ఒకటే రూపు ఒకటే
ప్రాణమొకటే బాధ ఒకటే.
కూత మాత్రం వేరువేరు
ఒకరి కొకరు తోడుగా వుంటే - నువు
గుట్టుగా గుబురుల్లో చాటుమాటుగ బతుక నేల?
కోకిలమ్మా నా మాట వినుమా!
ఈ నిదేకాకపోయినా ఎప్పటికైనా నరే
వేయి వేయీ కలనవమ్మా
కలతలన్నీ మరచిపోయీ
కలిసిమెలిసి తిరగనమ్మా!

—శారదా అశోకవర్ధన్